www.andhrajyothy.com

హైదరాబాద్ సిటీ

# ఆంధ్రజ్యోతి

పేజీలు: 16 + 20

సంపుటి: 54 సంచిక: 140

వెల: రూ.4.00

బుధవారం

31 - 07 - 2014

agar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | O

## రాజయ్యను కలిసిన బెలూరస్ బృందం

హైదరాబాద్, జూలై 30 (ఆంధ్రజ్యోతి): యూరోపియన్ యూనియన్‌లో భాగమైన బెలూరస్ దేశ బృందం... తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.రాజయ్యను బుధవారం సచివాలయంలోని ఆయన చాంబర్‌లో కలిసింది. వైద్య విద్య, విద్యార్థుల మార్పిడి, అంతర్జాతీయ సదస్సులపై పరస్పరం చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వైద్య విద్యలో భాగస్వామి కావడానికి బెలూరస్ ఆసక్తి చూపింది. వైద్య విద్య, పరిశోధనలు, అంతర్జాతీయ సదస్సుల విషయంలో తెలంగాణ, బెలూరస్ పరస్పరం సహకరించుకోవాలని అంగీకరించాయి. బెలూరస్ బృందం చేసిన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలంటూ సంబంధిత అధికారులను రాజయ్య ఆదేశించారు. బెలూరస్ దౌత్య కార్యాలయంలోని ఫస్ట్ సెక్రటరీ తెర్గీ ప్రొస్యూక్, ఇతేబసక్ స్టేట్ ఆఫ్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ బెలూరస్ వైస్ డీన్ అలెనా బెలియకోవా, మెడికల్ యూనివర్సిటీ అధికార ప్రతినిధి వి.రాజారాం పాల్గొన్నారు.